రాగం :　　　　తాళం :　　　　గానం :

రచన : గిడుగు రాజేశ్వరరావు　　　　సంగీతం : కె. రామాచారి

# 44. పిల్లలు

ప ॥ పిల్లల మనసులు ఉల్లాసంతో వెల్లువలై ఉప్పొంగేసూ
బాలల ప్రేమను దోచిన పండిత నెహ్రూ పేరును వింటేను ॥ పిల్లలు ॥

చ ॥1 ఉత్తరాలలో ప్రపంచ చరితను చిత్రంగా రచియించెనని
బాలబాలికల ఉన్నతికోసం బంగరు బాటను వేసేనని ॥ పిల్లలు ॥

చ ॥2 ప్రపంచశాంతికి సందేశాలను పావురాలతో పంపెనని
అందరు ప్రజలు హాయిగా బ్రతికే ఆలోచనం దించెనని ॥ పిల్లలు ॥

చ ॥3 భారతదేశ చరిత్రకు చక్కని భాష్యం చెరలో రాసెననీ
రత్నగర్భ మా భారతమాతకు రత్నం తానై వెలిగెనని ॥ పిల్లలు ॥